క్లుప్తంగా

'జగనన్న ఆరోగ్య సురక్ష' సర్వేను పక్కాగా చేపట్టాలి



కొల్లూరు : ప్రభుత్వం చేపట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రభుత్వ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కొల్లూరు మండల ప్రత్యేకాధికారి రమణ అన్నారు. గురువారం కొల్లూరు మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో వైద్య, ఆరోగ్య, ఐసీడీఎస్, పంచాయతీ కార్యదర్శులతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో శుక్రవారం నుంచి వలంటీర్లు, వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేపట్టి, అవసరమైన వైద్య పరీక్షలు చేయడం, వారికి చేపట్టాల్సిన వైద్య సేవలను గుర్తించాలన్నారు. ఏ గృహాన్నీ వదిలి పెట్టడానికి వీలులేదన్నారు. ప్రస్తుతం చేపట్టే సర్వే ఆధారంగా భవిష్యత్తులో ప్రతి ఇంటికి అవసరమైన వైద్య సేవలను సత్వరం అందజేయడం ద్వారా అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరికీ సకాలంలో వైద్యం అందజేయడానికి వెసులుబాటు ఉంటుందన్నారు. సమావేశంలో ఈఓపీఆర్‌డీ రవిబాబు, ఆర్‌ఐ త్రివేణి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

కమిషనర్ భానుప్రతాప్



బాపట్ల: వైఎస్సార్ జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఎ.భానుప్రతాప్ తెలిపారు. గురువారం బాపట్ల పట్టణంలోని ప్యాడిసన్‌పేట కాలనీని ఆయన సందర్శించారు. రోడ్లు, తాగునీటి వసతి కల్పిస్తామని కమిషనర్ చెప్పారు. కమిషనర్‌తో పాటు వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జీ సోముల రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ డీఈ శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలి

కొల్లూరు : విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని తెనాలి దివి వైద్యశాలకు చెందిన గైనకాలజిస్టు అర్చనరెడ్డి అన్నారు. గురువారం కొల్లూరు వివేక హైస్కూల్‌లో విద్యార్థులకు ఆరోగ్య సలహాలు, సూచనలు ఇచ్చారు. బాలికలు ఋతుక్రమంలో పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. తెనాలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పావులూరి రాంబాబు, అసిస్టెంట్ గవర్నర్ కె.మురళీకృష్ణ, డాక్టర్ చందు, సభ్యులు ఆలపాటి కిరణ్, పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గుత్తా వెంకటరత్నం, ప్రిన్సిపల్ సీహెచ్ రమేష్, ప్రైమరీ కో–ఆర్డినేటర్ డి. లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

అక్టోబర్ 22 నుంచి సీపీఎం బస్సు యాత్ర



రేపల్లె రూరల్: రాష్ట్రంలో ప్రజా సమస్యలపై అక్టోబర్ 22 నుంచి నవంబర్ 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం బస్సు యాత్ర చేపడుతోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి.రమాదేవి అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు యాత్ర తలపెట్టామన్నారు. సెప్టెంబర్ 7న యాత్ర ముగింపు రోజు విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మణిలాల్, నాయకులు లక్ష్మణరావు, ఆశీర్వాదం పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం పుస్తకాల ఆవిష్కరణ



రేపల్లె రూరల్: భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, జై భీం భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది దోవా రమేష్ రాంజీ పేర్కొన్నారు. స్థానిక న్యాయస్థానం ప్రాంగణంలో పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాజ్యాంగం పుస్తకాలను న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించారు. పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయ ఆలోచనలతో పాటు భావ ప్రకటన స్వేచ్ఛను, ఇతర అంశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చేందుకు రాజ్యాంగం అవకాశాలు కల్పించిందన్నారు. రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిత్యం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందన్నారు. న్యాయవాదులు కర్రాప్రతాప్, నల్లూరి వెంకటేశ్వరవు, నాలాది పోతురాజు, రేవు నాగరాజు, ఎం.వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్లు మంజూరు

- ఎమ్మెల్యే కోన రఘుపతి
- నూతన పింఛన్లు పంపిణీ



కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెం: అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం అన్ని వర్గాల వారికి పింఛన్లు మంజూరు చేస్తోందని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. కర్లపాలెం మండల పరిధిలో కొత్తగా మంజూరైన 339 పింఛన్లను గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. మహానేత వైఎస్సార్ ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేశారని.. ఇప్పుడు సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో గడప గడపకు వెళ్లి అర్హులైన వారిని గుర్తించి, పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో డి.రాంబాబు, ఈవోపీఆర్డీ ఎలీషాబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

రేపల్లెరూరల్: పేటేరు గ్రామంలో నూతనంగా వివిధ రకాల 71 పింఛన్లు మంజూరయ్యాయి. ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు ఆదేశానుసారం స్థానిక సచివాలయంలో గురువారం లబ్ధిదారులకు వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రావు ప్రభాకరరావు, వైఎస్సార్ సీపీ గ్రామ ఇన్‌చార్జి కనపర్తి రవికిరణ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ పంచాయతీలలో మంజూరైన నూతన పింఛన్లను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పంపిణీ చేశారు.

314 మందికి పింఛన్లు పంపిణీ

నగరం: అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం సామాజిక భద్రత పింఛన్‌లను మంజూరుచేస్తున్నట్లు ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. కుల, మత, రాజకీయ తారతమ్యం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేనని కొనియాడారు. 314 మందికి నూతన పింఛను పత్రాలను అందజేశారు. జెడ్పీటీసీ మాన్యం నాగమణి, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకుడు..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య చెప్పారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో గురువారం ధూళిపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు నన్నెపాముల దేవేందర్ ఎంపీపీ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. దేవేందర్‌కు ఎంపీపీ శ్రీకృష్ణయ్య పార్టీ కండువా కప్పి సాదారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆనంద్, దాసు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: మండలంలో నూతనంగా మంజూరైన ఫించన్లను లబ్ధిదారులకు ఆయా గ్రామ సర్పంచులు గురువారం అందజేశారు. పల్లెకోన, వెల్లటూరు, కోనేటిపురం గ్రామాలలో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచులు బొల్లెద్దు రాజమ్మ ప్రతాప్, చౌటూరి లక్ష్మి, మోర్ల వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ మల్లోలు ఉషారాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు(నాని), ఎంపీటీసీ దున్నా తిరుపతిబాబు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శేరు శ్రీనివాసరావు, చౌటూరి రవీంద్ర, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నగరంలో పింఛను పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ శ్రీకృష్ణయ్య



పల్లెకోనలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు



పింఛన్లు పంపిణీ చేస్తున్న సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు
- ప్రజ్ఞంలో గడప గడపకు మన ప్రభుత్వం



మహిళకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎంపీ మోపిదేవి

నిజాంపట్నం: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందని ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మండలంలో ప్రజ్ఞం పంచాయతీ పరిధిలోని అట్లవారిపాలెం, చెక్కవారిపాలెం, ఎస్టీ, ఎస్సీ కాలనీలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 95శాతానికి పైగా నెరవేర్చటం జరిగిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం 600లకుపైగా హామీలిచ్చి అందులో ఏ ఒక్కహామీని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కానీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటకు కట్టుబడి ప్రతి హామీని నెరవేర్చి, ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి.. ప్రభుత్వం నుంచి ఒక్కో కుటుంబానికి ఎంత మేర లబ్ధి చేకూరిందన్న విషయాలను మహిళలకు వివరించారు. ఆయా గ్రామాలలో స్థానికంగా నెలకొన్న విద్యుత్, అంతర్గత రోడ్ల సమస్యలను ఎంపీ మోపిదేవి దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. ఆ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఎంపీ ఆదేశించారు. చెక్కావారిపాలెం గ్రామ శివారులోని డ్రెయిన్‌పై వంతెన నిర్మించాలని స్థానికులు కోరటంతో.. మోయిన్ రోడ్డు నుంచి కొమరవోలు ప్రధాన రహదారి వరకు నూతన రహదారి ఏర్పాటు, డ్రైనేజ్‌పై వంతెన నిర్మాణానికి రూ.6.5కోట్లను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేయటం జరిగిందని ప్రస్తుతం టెండర్ల దశలో ఉందని ఎంపీ వారికి సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల, జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, సర్పంచ్ పుప్పాల బసవపూర్ణమ్మ, శ్రీనివాసరావు, డీసీఎంఎస్ చైర్మన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్, మాజీ జెడ్పీటీసీ ప్రసాదం వాసుదేవ, తుంగల శ్రీను, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ నల్లపాటి రామయ్య, బండారు రామారావు, ఎంపీటీసీ నాజర్‌ఖాన్, కేసన శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజని



రేపల్లె రూరల్: పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తీసుకోవటంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసీడీఎస్ రజని అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని పేటేరు అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, చిన్నారులకు గురువారం నిర్వహించిన సదస్సులో ఆమె పాల్గొని, మాట్లాడారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ విటమిన్‌లు, ఖనిజ లవణాలు ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పాలు, గుడ్లు, పండ్లు వంటి పౌష్టిక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని చెప్పారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పౌష్టిక విలువలు సమకూరే ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు సీహెచ్ అరుణ కుమారి, మోహిని కుమారి, జి.భారతి, ప్రేమలత, ఎం.రత్నకుమారి, ఎస్ శ్రీదివ్య, ఎ.రాజకుమారి, మహిళా పోలీసు రాధా మాధవి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

కొల్లూరు : గర్భిణులు, బాలింతల్లో పోషకలోపాన్ని నివారించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని దోనేపూడి సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నగరాజకుమారి అన్నారు. గురువారం మండలంలోని జువ్వలపాలెంలో పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతి నెలా గర్భిణులకు, బాలింతలకు ఇంటికే పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో పౌష్టికాహారంపై అవగాహన

పెరవలి(వేమూరు): తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకలు విలువలు గల ఆహార పదార్థాలు పొందవచ్చని సర్పంచ్ దాది వెంకట లక్ష్మీ రాజ్యం అన్నారు. పెరవలి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషక మాసోత్సావాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాది సుబ్బారావు, కాతరపు రామచంద్రరావు, డి.సురేష్, సీహెచ్ దుర్గ, అంగన్ వాడీ కార్యకర్తలు మరియమ్మ, మాణిక్యం, లక్ష్మీ పాల్గొన్నారు.

సేవకు ప్రతిరూపం ప్రకాశరావు

ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు



డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు చిత్రపటానికి ఎంపీ మోపిదేవి నివాళి

రేపల్లె రూరల్: నిరంతర సేవాతత్పరుడు, సేవకు మారుపేరుగా నిలిచిన డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు మృతి సమాజానికి తీరనిలోటని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. పట్టణంలోని శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. డాక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తీరంలో అధికంగా పేదవారే ప్రాముఖ్యతగా వైద్యం అందించేవారన్నారు. మహిళల అభ్యున్నతికై అనేక ఉపాధి కోర్సులలో శిక్షణ ఇప్పించారని గుర్తుచేశారు. ప్రకృతి విపత్తులతో పాటు ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఎంసీఏ ద్వారా చేయూతనిచ్చేవారని ఎంపీ తెలిపారు. విదేశాలలోనూ తనకున్న స్నేహ సంబంధాలతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. తాను మృతి చెందినా తన శరీరం పలువురికి ఉపయోగపడాలన్న ఉద్దేశంతో మెడికల్ కళాశాలకు అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయనను కోల్పోవటం దురదృష్టకరమన్నారు. అనంతరం ఎంపీ మోపిదేవి ప్రకాశరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు డాక్టర్ ప్రకాశరావుతో తమకున్న అనుబంధాన్ని పంచుకుని, ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బౌడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి.రమాదేవి, ఎంసీఏ, ఐఎంసీఏ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

హిందీ భాషపై పట్టు సాధించాలి



గుళ్లపల్లి జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

చెరుకుపల్లి: విద్యార్థులు మాతృ భాషతో పాటు హిందీ భాషపై కూడా మక్కువ పెంచుకుని, నేర్చుకోవాలని గుళ్లపల్లి జెడ్పీహెచ్ హైస్కూల్ హెచ్‌ఎం కోనేటి కవిత అన్నారు. గుళ్లపల్లి హైస్కూల్లో జాతీయ హిహిందీ దివస్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ మాధ్యమంలో వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేసి, పాఠశాలలో ప్రదర్శించారు. వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. అనంతరం హెచ్‌ఎం కవిత, హిందీ ఉపాధ్యాయులు తెనాలి అనుపమ, ఎ.మాధవికుమారి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మంచాల విజయ్ కిషోర్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు వాకా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: స్థానిక టీఎం రావు హైస్కూల్‌లో గురువారం హిందీ భాష దినోత్సవం నిర్వహించారు. హెచ్‌ఎం చందలూరి రామకోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు కేవీ లక్ష్మీపార్వతి, సీహెచ్ ప్రసన్నలక్ష్మి పాల్గొని హిందీ విశిష్టతను వివరించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపల్లె రూరల్: పట్టణంలోని నేతాజీ మునిసిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం జాతీయ హిందీ భాష దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు హిందీ భాషను తెలియజేసే విధంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను పలువురు సందర్శించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్‌చైర్మన్ తూనుగుంట్ల కాశీవిశ్వనాథ గుప్త, కమిషనర్ విజయసారథి, ఎంఈవో కేసనశెట్టి సురేష్, కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, హెచ్‌ఎం రమణ పాల్గొన్నారు.

చేబ్రోలు: వెబ్ అడ్రస్సులు రూపొందించటానికి ఉపయోగిస్తున్న ఏడు బాషల్లో హిందీ కూడా ఒకటని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.సుచరిత అన్నారు. సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జాతీయ హిందీ దివస్ ఘనంగా జరిగింది. 1949 సెప్టెంబర్14న భారత రాజ్యాంగంలోని 343వ అధికరణం దేవనాగరి లిపిలోని హిందీని అధికార భాషగా గుర్తించందన్నారు. హిందీ అధ్యాపకులు కె.సందేశ్ హిందీ వివిధ అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ధ్యేయం

- మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున
- ఓలేరులో 2వ రోజు కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం



సంక్షేమ కరపత్రాన్ని అందజేస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

ఓలేరు(భట్టిప్రోలు): పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. మండలంలోని ఓలేరులో 2 వ రోజు గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజలను మంత్రి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలతో పొందిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల అమలు, అధికారులు, సచివాలయ సిబ్బంది సకాలంలో సహకరిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పేదలలో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు చుండూరు, వేమూరు, భట్టిప్రోలు, అమృతలూరు, కొల్లూరు మండలాలలోని ప్రజల సహకారంతో సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతుందని తెలిపారు.

అందరికి సంక్షేమ పథకాలు..

గ్రామాల్లో ప్రజలకు పార్టీ, కుల, మత, వర్గ విభేదం లేకుండా అందరికి సంక్షేమ పథకాలు అందించడం తమ ప్రభుత్వానికే చెల్లిందని మంత్రి అన్నారు. నవరత్నాలతో ప్రతి ఇంటా సంక్షేమం వెల్లివిరుస్తోందని ఆయన పేర్కొన్నారు. సచివాలయాల ద్వారా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అడ్రస్సు గల్లంతవుతుందన్నారు. తీ కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ తిరువీధుల ఉదయ భాస్కరి, సర్పంచ్ మేరుగ రంగారావు, ఎంపీటీసీ నీలా సాంబమ్మ, ఉప సర్పంచ్ మైనేని వెంకటేశ్వరరావు, నాదెళ్ల సుభాష్ చంద్రబోస్, రవవరపు రవీంద్రబాబు, రవవరపు శంకరరావు, నీలా రవికుమార్, రవవరపు వెంకటేశ్వరరావు, దావూరి నాగమల్లేశ్వరరావు, తిరువీధుల బాలాజి, మేరుగ వర్ధనం, ఉప్పాల రాఘవులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం

భట్టిప్రోలు: మండలంలోని వెల్లటూరు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం ఉదయం, సాయంత్రం జరుగుతుందని గ్రామ సర్పంచ్ చౌటూరి లక్ష్మి, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు గురువారం తెలిపారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పాల్గొని, సంక్షేమ లబ్ధిని ప్రజలకు వివరిస్తారని తెలిపారు.

ప్రజా ప్రతినిధులు సమష్టిగా అభివృద్ధికి కృషి చేయాలి

- ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తిచేయాలి
- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కోన రఘుపతి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెం: ప్రజా ప్రతినిధులందరూ సమష్టిగా మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండల పరిషత్ ప్రజా కార్యాలయంలో గురువారం ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ల భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జరిగిన నిర్మాణ పనులకు పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించామని చెప్పారు. కర్లపాలెం మండలంలో దాదాపుగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి కావచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. జెడ్పీటీసీ నిధులతో పాటు ఎంపీ, రాజ్యసభ సభ్యుల నిధులతో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. తాగు, సాగునీటి సమస్య లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎంపీడీవో డి.రాంబాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు పందరబోయిన సుబ్బారావు, కాగిత బుల్లియ్య, ఎంపీటీసీలు ఆసిఫ్ అలీ, లక్ష్మణరావు, సాంబశివరావు, నాగలక్ష్మి, హైమావతి, సర్పంచ్‌లు కరుణ కుమారి, వెంకటలక్ష్మి, అంకమ్మ, శ్రీనివాసరెడ్డి, నాగాంజనేయులురెడ్డి ఏడుకొండలు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్కూల్ గేమ్స్ ఎంపికలు



క్రీడాకారిణులతో ప్రజాప్రతినిధులు, అధికారులు



కబడ్డీలో కొల్లూరు, అనంతవరం జట్లు

భట్టిప్రోలు: భట్టిప్రోలు కేఎస్‌కే బాలికల జూనియర్ కళాశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలికలకు గురువారం ఆటల పోటీలు జరిగాయి. అండర్–14, 17 విభాగంలో మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్‌ను నిర్వహించారు. ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి ప్రారంభించారు. శుక్రవారం మండల స్థాయిలో బాలుర విభాగంలో పోటీలు జరుగుతాయని ఎంఈవోలు పులి లాజర్, నీలం దేవరాజ్ ఈ సందర్భంగా తెలిపారు. క్రీడా పోటీల కో–ఆర్డినేటర్ దాసరి వెంకట ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాసరెడ్డి, హరిప్రసాద్, లక్ష్మి, పీఈటీలు జీవీఎస్ నాగేశ్వరరావు, ఎండీ అనూల్‌హక్, చేబ్రోలు శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్కూల్ గేమ్స్ ఎంపికలు

కొల్లూరు: కొల్లూరు బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో అండర్–14, 17 విభాగాలలో పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయిలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించి, జట్లను ఎంపిక చేశారు. కబడ్డీలో బాలురు, బాలికల విభాగంలో 4 జట్లను ఎంపిక చేయగా, వాలిబాల్‌లో బాలురు రెండు జట్లను ఎంపిక చేశారు. తొలుత ఆటల పోటీలను వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఇన్‌చార్జి ఎంఈఓ–1 వెంకటేశ్వర్లు, విద్యాకమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు కె. నాగపాప ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ పెడరేషన్ మండల కన్వీనర్ పెదపూడి నాగేశ్వరరావు, పలు పాఠశాలల పీఈటీలు పర్యవేక్షించారు.

భట్టిప్రోలులో వైద్య శిబిరం

భట్టిప్రోలు: భట్టిప్రోలులో జ్వరాల కేసులు నమోదవడంతో వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తమై వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎంలు, ఎంపీహెచ్‌ఏలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి వివరాలు నమోదు చేస్తున్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎన్. ప్రసన్నబాబు, సబ్ యూనిట్ ఆఫీసర్ కృష్ణయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి. శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోన రఘుపతికి సన్మానం

బాపట్ల: దైవ కృపతో బంగారు బాపట్లగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి కోరారు. స్థానిక విజయలక్ష్మీపురంలోని ఎల్‌ఈఎఫ్ ప్రార్థన మందిరంలో పాస్టర్ రాజారత్నం అధ్యక్షతన ఎమ్మెల్యే కోన రఘుపతిని సన్మానించారు. ఈ సందర్భంగా బాపట్ల టౌన్ డినామినేషన్ చర్చస్ యూనియన్ అధ్యక్షుడు కృపాకరరావు మాట్లాడుతూ కోన రఘుపతి కుటుంబంతో బాపట్ల ప్రజలకు ఉన్న అనుబంధం మరువలేనిదన్నారు. రోడ్ల విస్తరణ, మెడికల్ కాలేజీ ఏర్పాటును గుర్తుచేశారు. క్రైస్తవ సమాధుల తోట సమస్యకు కోన శాశ్వత పరిష్కారం చూపారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ అందరం కలిసి బాపట్లను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాగిత యగ్రయ్య, ట్రెజరర్ కట్టా అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు గుడిపాటి దానియేలు, వరదల రత్న రాజు, దేవుని సేవకులు మల్లెల సుధాకర్, జాన్సన్, పాస్టర్ బుర్ర లుకా, దొనేపుడి సురేష్, కొండ్రు సురేష్, పువ్వాడ పీటర్ పాల్ పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల సమస్యలను పరిష్కరించాలి

రేపల్లె రూరల్: డ్వాక్రా మహిళల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో గురువారం డ్వాక్రా మహిళలతో సమావేశం నిర్వహించారు. మోసపోయిన మహిళలు 20 రోజుల నుంచి పోరాటం చేస్తున్నా సమస్యకు పరిష్కారం చూపించలేదన్నారు. డ్వాక్రాలో ఉన్న పేద మహిళలను టార్గెట్ చేసి, సుమారు రెండు కోట్ల రూపాయల వరకు అవినీతి జరిగితే జిల్లాలో ఉన్న మెప్మా పీడీ సరిగ్గా స్పందించకపోవడం తగదన్నారు. సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మణిలాల్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రేపల్లె పట్టణ కమిటీ కార్యదర్శి షేక్.ఆశ, గౌరవాధ్యక్షురాలు ఆర్.నాగమణి, కోశాధికారి షబానా సుల్తానా ఉపాధ్యక్షురాలు కె.నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.